PRABHATA SURYA

ప్రభాత సూర్య

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వెల రూ.5/ - పేజీలు : 8 గురువారం 25 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news


### ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జీఎస్టీ తగ్గింపులను పర్యవేక్షిస్తున్న కేంద్రం

జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి అన్ని రకాల నిత్యావసరాలు, వస్తువులు మొదలుకొని బైకులు, కార్ల వరకు ధరలు తగ్గాయి. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనా లను ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కస్టమర్లకు బదిలీ చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వాటిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ధరల మార్పులకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోందని, వచ్చిన ఫిర్యాదులను తక్షణం స్పందించడం వీలవదు. సెప్టెంబర్ 30 నాటికి క్షేత్ర స్థాయిలో జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు అమలు గురించి నివేదిక వస్తుందని వివరణ ఇచ్చింది.

# నేడో, రేపో రిజర్వేషన్ల జీవో?

- వెంటనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువరించనున్న ఎస్ఈసీ
- ఆ మరుసటి రోజే నోటిఫికేషన్
- ఖరారైన రిజర్వేషన్లపై జీవో జారీకి కసరత్తు
- ఎన్నికలకు నవంబర్ వరకు గడువు కోరనున్న సర్కార్!
- ఇప్పటికే ఖరారైన రిజర్వేషన్లకు అనుగుణంగా జీవో జారీకి కసరత్తు
- రిజర్వేషన్ల ఖరారు సమాచారాన్ని అందించాలంటూ కలెక్టర్లను పంచాయతీరాజ్ శాఖ ఆదేశించిన సంగతి తెలిసిందే




హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన ప్రత్యేక జీవో.. గురు లేదా శుక్రవారం విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ముందుగా విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ జీవో జారీ చేస్తుందని సమాచారం. ఈ జీవో వచ్చాకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి జీవో ఇవ్వాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ రెండు జీవోలు వెంట వెంటనే వెలువడే - మిగతా 2లో



## మోదీ సర్కార్‌కు చట్టబద్ధత లేదు

- ఓట్ల చోరీతో గెలిచిన ఈ ప్రభుత్వానికి.. నైతికంగా, రాజకీయంగా ఏ విలువా లేదు
- ఎక్కడ చూసినా 'ఓట్ చోర్.. గద్దీ ఛోడ్'
- కాంగ్రెస్ పోరాటంలో అంతా కలిసిరావాలి
- బెదిరించిన మోదీ 'కౌగిలింతల దౌత్యం'
- మిత్రదేశమంటూనే సుంకాలు వేసిన ట్రంప్
- అమెరికా జబ్బు కంటే చైనా మందు ప్రమాదం
- బిహార్‌లో సీడబ్ల్యూసీ భేటీలో తీర్మానం
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో అత్యంత వెనుకబడ్డ బీసీలకు చట్టం

6లో

## జీతాలకు 20 శాతం



- ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లింపులపై 'కాగ్'లెక్క
- సామాజిక, ఆర్థిక రంగాల కోసం మొత్తం 62% ఖర్చు
- మెజారిటీ రాష్ట్రాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం తదితరాలపైనే ఎక్కువ వ్యయం
- 2022-23లో రాష్ట్ర ఉద్యోగుల జీతాల కోసం 13.38 శాతం ఖర్చు పెట్టిన తెలంగాణ

హైదరాబాద్

ప్రభుత్వాలు చేసే మొత్తం ఖర్చులో 20 శాతానికి పైగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగుల జీతాల కోసం చెల్లించాల్సి వస్తోందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. స్టేట్ ఫైనాన్సెస్–డెకేడల్ అనాలసిస్ పేరుతో 2013%–%14 నుంచి 2022–23 వరకు పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ఖర్చును కాగ్ విశ్లేషించింది. ఈ విశ్లేషణ ప్రకారం.. దేశంలోని సగం రాష్ట్రాలు (16) ఉద్యోగుల జీతాల కోసం తమ మొత్తం ఖర్చులో 20 శాతం కంటే ఎక్కువ చెల్లిస్తున్నాయని తెలిపింది. కాగ్ నివేదిక ప్రకారం.. మెజార్టీ రాష్ట్రాల్లో తొమ్మిది రంగాలపైనే ఎక్కువగా ఖర్చు జరుగుతోంది. విద్య–క్రీడలు, వైద్యం, వ్యవసాయం, ఇంధనం, గృహనిర్మాణం–పట్టణాభివృద్ధి, రవాణా, గ్రామీణాభివృద్ధి, పోలీస్, సాంఘిక సంక్షేమం–పోషణ రంగాలపైనే ఎక్కువగా రాష్ట్రాలు దృష్టి పెడుతున్నాయి. ఆయా రాష్ట్రాల మొత్తం రెవెన్యూ ఖర్చులో 61.64 శాతం ఈ రంగాల్లోనే జరుగుతోంది. నాగాలాండ్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్‌ప్రదేశ్, రాజస్తాన్, కేరళ, అసోం, పంజాబ్, మేఘాలయ, - మిగతా 2లో



## నియామకాలు జరుపుకోవచ్చు

- తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీకి భారీ ఊరట
- అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం
- టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా

## సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి



- "పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం
- ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి
- సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలి
- భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు

## భగ్గుమన్న లద్దాఖ్



- నలుగురి మృతి
- 70 మందికి పైగా గాయాలు
- లేహ్‌లో బీజేపీ ఆఫీసు దగ్ధం
- సెక్రటేరియట్ భవనానికి నిప్పు
- పోలీసులపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు
- వాంగ్‌చుక్ నిరసన విరమణ
- ఆయన రెచ్చగొట్టడం వల్లే హింస.. కేంద్రం ఆరోపణ

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు




- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు

6

## తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే

- కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారు.
- కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు
- 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అని హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, - మిగతా 2లో

# గట్టుప్పల్ లో అభివృద్ధిపై బహిరంగ చర్చకు సవాల్

: చందూరు మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం

"బిఆర్ఎస్ కాలంలోనే అభివృద్ధి" చందూరు మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం

నేను సిద్ధం చర్చకు మీరు సిద్ధమా అంటూ సవాల్

మండలంలో రోడ్లు, ఆరోగ్య కేంద్రం, చేనేత క్లస్టర్ మంజూరు

ఇడికూడ నారాయణపూర్ డబుల్ రోడ్డు ఇంకా పెండింగ్

"మన ఊరు మన బడి" పాఠశాల భవనం అసంపూర్తి

చేనేత కార్మికులకు వాగ్దానాలు నిలిచిపోవడంపై ఆగ్రహం

రాజకీయ విమర్శలు కాదు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

**గట్టుప్పల, ప్రభాతసూర్య సెప్టెంబర్ 24:** గట్టుప్పల మండల కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్నాటి వెంకటేశం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మండలానికి ఎలాంటి నిధులు రాలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలోనే గట్టుప్పల మండలంలో రహదారులు, ఆరోగ్య కేంద్రాలు, చేనేత క్లస్టర్, కమ్యూనిటీ హాల్, విద్యుత్ స్థంభాలు, స్మశానవాటిక, అంతర్గత సీసీ రోడ్లు వంటి ఎన్నో పనులు మంజూరు అయ్యాయని వివరించారు. ఇడికూడ నారాయణపూర్ డబుల్ రోడ్డు, గట్టుప్పల డబుల్ రోడ్డు సీసీ పనులు, "మన ఊరు మన బడి" కింద అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం, చేనేత మగ్గాల మంజూర్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. వీటిని పూర్తి చేయించేందుకు అధికార పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు. "రాజకీయ విమర్శలు కాదు అభివృద్ధిపై బహిరంగ చర్చకు నేను సిద్ధం. నేను ఆధారాలతో వస్తా, మీరు కూడా ఆధారాలతో రండి" అని కర్నాటి వెంకటేశం సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో అవ్వారి శ్రీనివాస్ వైస్ ఎంపిపి, గౌరిగె సత్తయ్య ఎంపిటిసి తేరటుపల్లి, కర్నాటి అశోక్ మాజీ సర్పంచ్, పోరెడ్డి ముత్తారెడ్డి మాజీ సర్పంచ్, తోటకూర శంకర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఐతరాజు హనుమంతు



అంతంపేట అధ్యక్షుడు, చిలుకూరి అంజయ్య వార్డు సభ్యుడు, పున్న కిషోర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు, గంజి కృష్ణయ్య శివాలయ దేవాలయ అధ్యక్షుడు, భానావత్ ఘాశీరాం సింగిల్ విండో డైరెక్టర్, కర్నాటి శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు చేనేత సంఘం, దోర్నాల అమరేందర్ డైరెక్టర్ ధనలక్ష్మి సంఘం, జూలూరు పురుషోత్తం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు, తిరందాసు ఆనంద్ కుమార్ మాజీ ఉప సర్పంచ్, కర్నాటి వెంకటేశం శివాలయ ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై సమీక్షా సమావేశం.

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ శ్రీమతి ప్రశాంతి మరియు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, అవసరమున్న చోట రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుంది అని, విధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.



వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ మెహ్రా ,ఏ సీ పీ వెంకటరమణ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ మాఫియా గ్యాంగ్ ఆక్రమణల నుండి నా భూమినీ కాపాడండి..

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : హాఫీజ్‌పేట గ్రామం శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం. 78 వద్ద గోల్డ్ స్టోన్ ప్రసాద్ కీ చెందిన సైరస్ ఇన్వెస్ట్ మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముంబయి, సవేరా కన్స్ట్రక్షన్ కంపెనీ నుండి క్రాఫ్ట్ అల్లో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొనుగోలు చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి. ల్యాండ్ మాఫియా గ్యాంగ్ సభ్యులు వేదాం అగర్వాల్, గోపాల కృష్ణ అక్రమంగ 20 మంది అనుచరులతో జె సి బి తో టిప్పర్ వ్యాన్ లతో స్టేటస్కో ఉన్న భూమిలో కీ దౌర్జన్యం తో చొరబడి చదును చేసి, చెట్ల ను నరికేసే కార్యక్రమం లను చేపట్టారు అని సయ్యద్ మీర్ అనే వృద్ధుడు మంగళ వారం ఈ వాట్సాప్ ద్వారా ఫిర్యాదును సైబరాబాద్ కమిషనరేట్ కు ఏ సీ పి, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల కి పిర్యాదు చేశారు. దాదాపు 3.00 ఎకరాల భూమి కి సంబంధించిన అన్ని పార్టీలు స్టేటస్ కో నిర్వహించాలని ఆదేశించినప్పటికీ, భారత సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్.నం. 1797 ఆఫ్ 2023లో ఆదేశించింది. సర్వే నంబర్ 77 నుండి 80 హాఫీజ్‌పేట గ్రామానికి సంబంధించి బ్యాచ్, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్టేటస్ కో ఆర్డర్ ప్రభావంపై మెమో జారీ చేయడం ద్వారా స్టేటస్ కో ఆర్డర్‌ను ధృవీకరించింది. కొంతమంది మూడవ పార్టీలు నకిలీ పత్రాలు సృష్టించి, అక్రమ హక్కుదారుల ఆధారంగా మా ఆస్తిని ఆక్రమించడానికి దౌర్జన్యం తో కొంత మంది బౌన్సర్ లను వెంటేసుకుని జేసిబి తో చదును చేస్తూ ప్రయత్నిస్తున్నారు. మేము చాలా కాలంగా నైతికంగా ఆస్తిని కలిగి ఉన్నాము. ఇటీవల గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఎస్ ఎల్ పి.నం. 2373-2377 ఆఫ్ 2020 , బ్యాచ్ తేదీ: 15-06-2023లో మూడవ పార్టీల వాదనలను తోసిపుచ్చింది (పారా.నం. 195) మరియు 2017 యొక్క ఎ.ఎస్.నంబర్.196 లోని అప్పీలేట్




కోర్టు కూడా సైరస్ ఇన్వెస్ట్‌మెంట్స్ ముంబై ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆరోపించిన పత్రాన్ని పక్కన పెట్టింది, దానిని చెల్లనిదిగా నిర్ధారించింది తేదీ 02-12-2023 హఫీజ్ పేట్ 2011లో సర్వే నెం. 78 హాఫీజ్‌పేట్ గ్రామంలోని సబ్జెక్ట్ భూమిపై ఇలాంటి పరిస్థితి తలెత్తింది. మేము సి ఆర్ ఎల్ పి.నంబర్.3225 అఫిడవిట్ 2011ని దాఖలు చేసాము. హైకోర్టు రెండు పార్టీలను మియాపూర్ పోలీస్ స్టేషన్ ముందు హాజరు కావాలని ఆదేశించింది, వారి వాదనలకు సంబంధించి రెండు పార్టీల పత్రాలను ధృవీకరించడానికి , మూడవ పార్టీలు ఎప్పుడూ పోలీస్ స్టేషన్‌కు రాలేదు మరియు అప్పటి నుండి మేము భూమిని స్వాధీనం చేసుకున్నాము. నెం.78 హాఫీజ్‌పేట్ విలేజ్ లోని దాదాపు 3 ఎకరాల ఆస్తిలో అక్రమంగా ప్రవేశించినందుకు అక్రమ హక్కుదారులపై ఎఫ్ ఐ ఆర్ ను నమోదు చేయమని అభ్యర్థించడము అయినది కోర్టు ఆదేశాల ప్రకారం మేము ఆస్తిని స్వాధీనం చేసుకున్నాము, మేము ఆ ఆస్తిపై పోలీసు రక్షణను కూడా పొందాము, 2010 తేదీ 14-04-2011న సి ఆర్ ఎల్ పి.నంబర్.3225లోని హైకోర్టు కోర్టు ఆదేశాల ప్రకారం ప్రధాన లింక్ పత్రాలను, ముఖ్యంగా ఆరోపించిన మూడవ పక్షాల లింక్ పత్రాలను ధృవీకరించమనీ ఎస్ హెచ్ వో మియాపూర్ ను ఆదేశించారు. అందువల్ల సైబరాబాద్ కమిషనరేట్ కు సయ్యద్ మీర్ తండ్రి పేరు అబ్దుల్ రెహమాన్ ఈ వాట్సాప్ ఫిర్యాదును అందించామని విలేఖరుల సమావేశంలో తెలిపారు. సయ్యద్ మీర్ మాట్లడుతూ ప్రతివాదుల నుండి మా భూమి నీ, మా ప్రాణాలని కూడా రక్షించాలి అని మియాపూర్ సీఐ కీ సమాచారం అందించి వారిని కలవడం కూడా జరిగింది అని సంబంధిత వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# తురక కాశలను ఆదుకోండి

మంత్రి వాకిటి శ్రీహరి కీ వినతి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 24( ప్రభాత సూర్య )** తెలంగాణ తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ బుధవారం హైదరాబాద్ సచివాలయంలో పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కలిసి రాష్ట్ర వ్యాప్తంగా తురక కాశలు కడు పేదరికంలో నివసిస్తున్నారని, తురక కాశలకై ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి తురక కాశల ఆర్థికంగా ఆదుకొని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మౌలాన, భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం భాయ్, భువనగిరి జిల్లా కార్యదర్శి యాకుబ్, పాల్గొన్నారు.



## తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను తొలగించాలని గ్రామస్తుల పిర్యాదు....



**మియాపూర్ ప్రభాత సూర్య :** అధికారులను తప్పుదారి పట్టించి తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను తొలగించాలని కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ లోనీ మక్తా మహబూబ్ పేట్ గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయం లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సతీష్ అనే వ్యక్తి అక్రమంగా బోర్ వేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటి వ్యాపారం చేస్తున్నాడని, దీంతో గ్రామంలో మిగతా వారి ఇండ్లలోని బోర్లు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై గతంలో స్థానిక ఎమ్మార్వో కు పిర్యాదు చేయగా అధికారులు వచ్చి ప్లాంట్ ను సీజ్ చేసి మళ్ళీ ప్రారంభించవద్దని హెచ్చరించారు. కానీ కొన్ని రోజుల్లోనే అధికారుల్ని మ్యానేజ్ చేసుకొని అనుమతులు తెచ్చుకొని తిరిగి ప్లాంట్ ను కొనసాగిస్తుండడం తో గ్రామం లోని బోర్లు ఎండిపోతున్నాయని తెలిపారు. నిబంధనల ప్రకారం బోర్ కు ప్లాంట్ కు 200 మీటర్ల దూరం ఉండాలి కానీ 25,35 మీటర్ల దూరం లోనే వాటర్ ప్లాంట్ ఉందని, ప్లాంట్ యజమాని ఇంటి పక్క వారిని కలుపుకొని అడ్డదారిలో ప్లాంట్ ఏర్పాటు చేశాడని, దాన్ని వెంటనే తొలగించాలని కోరారు. లేదంటే గ్రామస్తులందరం ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సార రవీందర్, గుండె గణేష్ ముదిరాజ్, పి. శ్రీనివాస్ గౌడ్, సారా రాము, సారా కృష్ణ, గంగారం నర్సింగరావు, జె శ్రీనివాస్ తదితరులున్నారు.

## శిల్పారామం లో దసరా ఉత్సవాలు...





**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సంగీత సిస్టర్స్ శ్రీమతి సంగీత కళ మరియు శ్రీమతి రాజ్యలక్ష్మి బృందం లలిత పాటలు అలరించాయి. శ్రీమతి కిరణ్మయి బోనాల బృందం "నవత్మిక" కూచిపూడి నృత్య రూపకం ఎంతగానో అలరించింది. సంచలన, సమ్మోహన, శృతి, స్వాతి, కృతి, తరుణిగా, అనన్య, స్తుతికళ్యాణ్, హర్షిత, శరణ్య, సహస్ర, ద్రితి, తన్వి, సరయు మొదలైన వారు నవదుర్గలుగ నర్తించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతోకలిసి ఆడుకున్నారు.

## హెచ్ సి ఏ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవం..

రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది మంత్రి శ్రీధర్ బాబు..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనీ రాష్ట్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. హైటెక్ సిటీలోనీ సత్వ నాలెడ్జ్ పార్క్ లో ఏర్పాటు చేసిన హెచ్ సి ఏ హెల్త్ కేర్ సెంటర్ ను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ యొక్క పూర్తి ప్రపంచ పర్యావరణ వ్యవస్థకు ప్రవేశ ద్వారమని మేము విశ్వసిస్తున్నామన్నారు. ప్రముఖ ఆసుపత్రులు, ఏపీఐలు, ఔషధాలు, బయోలాజిక్స్, స్పెషాలిటీ ఔషధాలు, వ్యాక్సి న్ లను ఉత్పత్తి చేసే 800 కంటే ఎక్కువ ఫార్మా కంపెనీలు, ఆర్ అండ్ డి కేంద్రాలు, ఆవిష్కరణలను నడిపించే ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీల ఉనికితో, తెలంగాణ అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాల కేంద్రాలలో ఒకటిగా రూపుదిద్దుకుందనీ తెలిపారు. నాణ్యత విశ్వాసం అత్యున్నత ప్రమాణాలను కొనసాగిస్తూ సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించే వ్యూహాన్ని అందించడం దీని లక్ష్యమని. భారతదేశంలో హెచ్ సి ఏ హెల్త్ కేర్ సెంటర్ మొట్టమొదటి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను స్వాగతించేందుకు మేం గర్విస్తున్నామని ఇది ఆరోగ్య సంరక్షణ, ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మా ప్రయాణాన్ని మరింత వేగవంతం చేయడంలో సహాయపడే ఒక మైలురాయని పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రం ప్రారంభం ఈ ప్రాంతంలో మా సామర్థ్యాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యాన్ని ప్రతిబింబిస్తుందనీ, ఈ ప్రాంతం పట్ల దీర్ఘకాలిక నిబద్ధతను ఇది చాటిచెబుతుందని హెచ్ సి ఏ హెల్త్ కేర్ గ్లోబల్ కెపాబిలిటీ నెట్వర్క్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ అన్నారు. అసాధారణ ప్రతిభ , ఆవిష్కరణలపై నిర్మించిన సంస్కృతితో, మానవ జీవితాన్ని సంరక్షించడం, మెరుగుపరచడం అనే తన లక్ష్యాన్ని కొనసాగించడానికి హెచ్ సి ఏ హెల్త్ కేర్ కు మరింతగా వీలు కల్పించే వాతావరణాన్ని సృష్టించడం పై మేం దృష్టి సారించామని అన్నారు. హెచ్ సి ఏ హెల్త్ కేర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, హైదరాబాద్ సెంటర్ హెడ్ అతుల్ కపూర్ మాట్లాడుతూ, "హెచ్ సీఏ హేల్త్కేర్ కరుణ అనేది జీవితాలను మార్చడానికి ఆవిష్కరణలతో కలుస్తుంది. మా ఆసుపత్రులు, సంరక్షణ బృందాలకు సేవలందించే సామర్థ్యాలను నిర్మించడంలో, అభివృద్ధి చేయడంలో సహాయపడటానికి మేం సంతోషిస్తున్నాం. ప్రజలకు ఆరోగ్యకరమైన రేపటిని అందించడం అనే మా ఉద్దేశ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మేం కట్టుబడి ఉన్నామని అన్నారు. హైదరాబాద్ లోని హెచ్ సీ ఎ హెల్త్ కేర్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ కీలకమైన కార్యాచరణ మద్దతును అందించి, ఆవిష్కరణ, భాగస్వామ్యంపై కంపెనీ దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తుందని భావిస్తున్నారు. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల సమూహం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, హెచ్ సి ఏ హెల్త్ కేర్ లక్ష్యం, విలువలు, వ్యూహాత్మక దృష్టితో సాంస్కృతిక సమ్మేళనం కారణంగా సమగ్ర భౌగోళిక అంచనా తర్వాత హైదరాబాద్ ను ఎంపిక చేశామని ఈ సందర్భంగా తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంలాంటిది

**శాసన సభ్యులు రాజగోపాల్ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరు అయిన చెక్కులను లబ్దిదారులకు అందచేసిన విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు**

**మర్రిగూడ సెప్టెంబర్ 24(ప్రభాత సూర్య)** ?? ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిపారసు తో దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన సిరికొండ వెంకటయ్య కు 16000. (పదహారు వేలు )మరియు పెంటి నర్సింహా లకు 30,000. ( ముప్పై వేలు ) ముఖ్యమంత్రి సహాయనిది క్రింద చెక్కులు మంజూరు. అయ్యాయి ఈ యొక్క చెక్కులను బుధవారం గ్రామ పెద్దలతో కలిసి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు చేతుల మీదుగా లబ్దిదారులకు అందచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా ఇబ్బంది జరిగిన ఎవరైనా అర్హులై ఉంటే సి, ఎమ్, ఆర్, ఎఫ్. ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన పూర్తి సహకారం తో అండగా ఉంటానని ఆయన అన్నారు . ఈ కార్యక్రమం లో . నడిమింటి శ్రీను, మునగాల నాగిరెడ్డి, సిరగోని రవి, మునుగాల వెంకటరెడ్డి, నడిమింటి రవి, కడారి యాదయ్య, చిలివేరు సైదులు, సిరికొండ వెంకటయ్య, సిలివేరు గిరి, సిరగోని వెంకటయ్య, కడారి పెద్దయ్య, జంపాల రాజు, ఐతరాజు రాములు,



సిరికొండ సత్తయ్య, సిరగోని శంకర్, దోటి నరసింహ, సిరగోని సత్తయ్య, సిరికొండ శ్రీను, చాపల లక్ష్మయ్య, సిరగోని లక్ష్మయ్య, పెంటి నర్సింహా, సిరికొండ మహేష్, కన్నెబోయిన యాదయ్య, సిరగోని నరేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో

**బతుకమ్మ వేడుకలు**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 24( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని సాయి ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మలను పేర్చారు. శిక్షణా కేంద్రం ఎదుట బతుకమ్మలను, గౌరమ్మను ప్రతిష్టించి తెలంగాణ సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు చేశారు. ఈ ఉత్సవంలో ఎస్ ఆర్ టి గ్రామీణ సంస్థ కుట్టు టీచర్ వినోద, మహిళలు పాల్గొన్నారు.

## 1,10,000/సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే

**ముఖ్యమంత్రి సహాయనిధి రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.**



నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24 బుధవారం :** మెదక్ కు చెందిన వీరబోయిన పెంటయ్య అనారోగ్యంతో హైదరాబాద్లోని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో గత కొంతకాలంగాచికిత్స పొందుతున్నారు. ఇందుకు గాను ఆపరేషన్ నిమిత్తం మంజూరైన ఒకలక్ష పది వేల రూపాయల ఎల్వోసీ పత్రాన్ని భాదిత కుటుంబ సభ్యులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి హైదరాబాద్ మాదాపూర్ లోని ఆమె నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు,ఈ సందర్భంగా సునితారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానోఉపయో గపడుతుందన్నారు, వారికి ఎటువంటి అనారోగ్యం కలిగినా వైద్యం చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్.సెప్టెంబర్ 24. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన ఏ సత్యనారాయణ, దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన ఎస్కే రంజాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో ట్రస్ట్ సభ్యులు ఎం ఏ ఖయ్యూం , నల్ల నరసింహ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బక్క శ్రీనాథ్, తీగల చంద్రయ్య, దోర్నాల శ్రీనివాస్, బక్క నరసింహ, గడ్డం సత్తయ్య, తీగుళ్ల బాలరాజు, బొమ్మ మైసయ్య, వరకాంతం జంగారెడ్డి, పొన్నం రాజిరెడ్డి, వర్కాల మహేందర్, శ్రీనివాస్, బొంగు సాయికుమార్, జంగయ్య, లింగయ్య పాల్గొన్నారు.

# ఎరాన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ పడి కార్మికుడికి తీవ్ర గాయాలు

**గాయపడ్డ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలి**
**పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదం**
**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్**
**చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన సిఐటియూ నాయకులు**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24** :సదాశివపేట మండలం సిద్ధాపూర్ గ్రామంలో గల ఎరాన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ లీకై నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడి సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.ఈ ఘటన తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు న్యాయవాది సుభాష్ సిఐటియు నాయకుడు వంశీ బాలాజీ హాస్పిటల్ లో కార్మికులను పరామర్శించారు. డాక్టర్ శ్రీధర్ గాయపడిన కార్మికులను చూసి వారి పరిస్థితిని బట్టి హైదరాబాద్ తరలించాలని సూచించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.



యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగి కార్మికులు తీవ్ర గాయాల పాలైనారని అన్నారు. గాయపడ్డ కార్మికులు శివారెడ్డి శ్రీనివాస్ దివాకర్ సింహాచలం వీరిలో ముగ్గురికి ముఖము చేతులు కాళ్ళు శరీర భాగాలు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను కార్పొరేట్ హాస్పిటల్కు తరలించాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. లేనిపక్షంలో పరిశ్రమ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# ప్రతి మహిళకు చట్టాల గురుంచి అవగాహన అవసరం

**అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 100కు కాల్ చెయ్యాలి**
**ఆన్లైన్ మోసాల పట్ల మహిళలుజాగ్రత్త ఉండాలి**
**జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి: బి. సౌజన్య**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24:** సంగారెడ్డి జిల్లాలోని స్టేట్ బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో, జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి బి. సౌజన్య శిక్షణ పొందుతున్న టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ విద్యార్థినులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టం, గృహ నిర్బంధం, చట్టం, భార్యాభర్తల మధ్య కలహాలు వంటి అంశాలపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయడం ఎంత ముఖ్యమో చెప్పారు. రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉచిత




న్యాయ సహాయం పొందేందుకు మేము మీ వెన్నంటే ఉంటాము అని హామీ ఇచ్చారు. మహిళల హక్కులను రక్షించే వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

# నాణ్యమైన విత్తనాల పట్ల రైతులకు అవగాహన కార్యక్రమంలి






**మర్రిగూడ సెప్టెంబర్ 24 ప్రభాత సూర్య** మర్రిగూడ మండలంలోని మర్రిగూడ మరియు వట్టిపల్లి గ్రామంలో వరి పొలాలను "నాణ్యత గల విత్తనాలు ప్రతి గ్రామంలో పంపిణీ కార్యక్రమంలో" భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్త బుధవారం రోజు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఏవి. రామాంజనేయులు (ప్రిన్సిపల్ సైంటిస్ట్ అగ్రనమి) గారు మాట్లాడుతూ %ఖచీవీ%1638 రకంలో సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యలు తెలిపారు. అలాగే పచ్చిరొట్ట ఎరువులు అయినటువంటి జనుము, జీలుగా లేదా కానుగ లేక వేప మరియు సుబాబుల్ తదితరుల ఆకులను వెదజల్లి దుక్కిలో దున్నడం వలన భూమి సారవంతం మరియు ఎరువుల వినియోగం తగ్గించవచ్చునని తెలిపారు. అలాగే ఆకు చుట్టుపురుగు, సుడిదోమ మరియు అగ్గి తెగులు నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ నాణ్యత గల విత్తనాలతో రైతులు సాగు చేసుకుని తదుపరి గ్రామ రైతులందరికీ వచ్చే సీజన్ విత్తనాలుగా ఉపయోగించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏం. సాహస్ గారు వ్యవసాయ విస్తరణ అధికారి పి.విజయ్ కుమార్ గారు మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# శివన్నగూడలో అమ్మవారికి ఘనాభిషేకం



**భక్తులకు అన్నపూర్ణగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**మర్రిగూడ ప్రభాతసూర్య 24** శివన్నగూడ గ్రామంలో దుర్గామాత అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చి భక్తులను ఆశీర్వదించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు కోలాటంతో, భజనలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో పాల్గొని ఉత్సవాలను మరింత రంగరించారు. అమ్మవారి నామస్మరణతో నిండిపోయింది. గ్రామమంతా భక్తి



భావంతో ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు .

## అన్నపూర్ణేశ్వరి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 24( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్ర లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ఆశ్రమంలో శరణ నవరాత్ర సందర్భంగా మూడవ రోజు అన్నపూర్ణేశ్వరి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అనంతరం అన్నప్రసాదల సేవ కూడా చేపట్టడగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి భక్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలని కోరారు.

## డాక్టర్ పులిపాటి ప్రసాద్‌కు జీ టీవీ అచీవ్‌మెంట్ 2025 అవార్డు



**ఖమ్మం(సూర్య ప్రతినిధి)** ఖమ్మం పౌరసమితి మహాత్మా గాంధీ ఫౌండేషన్ ల చైర్మన్ న్యాయవాది ప్రముఖ విద్యావేత్త డాక్టర్ పులిపాటి ప్రసాద్ ప్రతిష్టాత్మక జీ టీవీ అచీవ్మెంట్ అవార్డు 2025 ను ఘనంగా అందుకోనున్నారు.ఈ కార్యక్రమం ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జరగనున్నది. పద్మ విభూషణ్ నాగేశ్వర్ రెడ్డి పద్మశ్రీ మందా కృష్ణ పలు నంది అవార్డుల గ్రహీత తనికెళ్ల భరణి వంటి ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన బోతున్నారు.ఈ సందర్భంగా డా. పులిపాటి ప్రసాద్ సేవా కృషిని ప్రశంసిస్తూ పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.అభినందనలు తెలిపిన వారిలో కడవెండి శ్రీనివాస్ కొత్త వెంకటేశ్వర రావు గోళ్ళ రాధాకృష్ణ షేక్ ఖాసిం సతీష్ చౌదరి గుమ్మడివెల్లి శ్రీనివాస్ వరప్రసాద్ మృత్యుంజయ గుప్తా వజీనేపల్లి శ్రీనివాస్ సిద్ధంశెట్టి శ్రీకాంత్ పద్మజా రెడ్డి శ్రీకళా రెడ్డి రాజారెడ్డి రాజేష్ ప్రతాప్ నీరజ రామకృష్ణ కొదుమూరి జగన్నాథం కొదుమూరి భద్రయ్య వెల్లంపల్లి వెంకట సుబ్బారావు రాజారావు కొల్లూరు కృష్ణమూర్తి బూర్లె లక్ష్మీనారాయణ బూర్లె వెంకటేశ్వర్లు పాల్వంచ రామారావు కొత్తూరు రమేష్ తదితరులు వున్నారు.

## భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**-అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గామాత దర్శనం...**



**చౌటుప్పల్. సెప్టెంబర్ 24. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని దొరవారి ఇంటిముందు కచ్చీరు వద్ద భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవాని దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమన్నీ సుర్వీ కృష్ణ జంగమ్మ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడ చేయని విధంగా దుర్గామాత ఉత్సవాలను భవానీ యూత్ వారు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాలల్లో అన్నదానం మహా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్ గుప్తా, బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశం గౌడ్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి దూడల అశోక్ గౌడ్, అన్నమోని గోవిందరాజ్, రాజపేట అశోక్ గౌడ్, బొబ్బిళ్ళ సుభాష్, వరగంటి మహేందర్ గౌడ్, పల్లె వనజాత, బొబ్బిళ్ళ యశోద, వరగంటి మమత, మారుపాక అంజలి, వరగంటి హారిక, కాసాని ఐలమ్మ, మధుబాల, ఒరగంటి అమరేందర్ గౌడ్, మారుపాక మహేష్ గౌడ్, ప్రభాస్ రాజ్, సాయి, వినీత్, వరుణ్,శంకర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాక్ హిల్స్ కాలనీలో దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు

**ఐతగోని సైదులు గౌడ్,**



**నల్గొండ సెప్టెంబర్ 24 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం రాక్ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 6 లో దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీ అన్నపూర్ణ దేవి అవతారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకం, మరియు అన్నదాన వితరణ చేశారు అనంతరం సైదులు గౌడ్ మాట్లాడారు పిల్లాపాపలను ఆయుష్, ఆరోగ్యాలతో, పాడి పంటలతో, సుఖ,సంతోషాలతో రాక్ హిల్స్ కాలనీ వాసులపై ప్రత్యేక ఆశీస్సులు ఉండాలని కోరారు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐతగోని సైదులు గౌడ్, సోమనబోయిన నరసింహ యాదవ్, రేఖ నాగబాబు యాదవ్, చిక్కుళ్ళ అంజయ్య, గుండు గణేష్, సంగిశెట్టి వాసుదేవ, పాల్వాయి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజపూర్ దుర్గ నగర్ లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు





**తుర్కయంజాల్, సెప్టెంబర్ 24, ప్రభాత సూర్య:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఇంజాపూర్ గ్రామం దుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవీ అవతారంలో దర్శనమిచ్చారు. అనంతరం దుర్గామాత మండపం వద్ద మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొక్క వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, నాగ భూషణ్,శేఖర్ రెడ్డి,చంద్రశేఖర్, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ప్రతిష్టాత్మక అవార్డులు

**సంతోషం వ్యక్తం చేసిన జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పణికర్**

**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** శంషాబాద్ ఎయిర్ పోర్టుకు నేషనల్ ఎనర్జీ లీడర్ 2025, "ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషెంట్ యూనిట్ 2025" సీఐఐ జాతీయ పురస్కారం, నేషనల్ ఎనర్జీ లీడర్ పురస్కారం రావడం ఎంతో సంతోషంగా ఉందని జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పణికర్ అన్నారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వరించింది. 'నేషనల్ ఎనర్జీ లీడర్' పురస్కారాన్ని వరుసగా ఏడవ ఏడాది, 'ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషెంట్ యూనిట్' పురస్కారాన్ని వరుసగా తొమ్మిదవ ఏడాది అందుకోవడం పట్లహర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే జీఎంఆర్ ఏరో నేతృత్వంలోని గంర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీఎచ్ఐఏఎల్) ప్రకటించింది. ఇందులో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (ఆర్జీఐఏ)కు ఇండియన్ ఇండస్ట్రీ సమాఖ్య (సీఐఐ) నిర్వహించిన 'ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్' 26వ జాతీయ అవార్డులో "నేషనల్ ఎనర్జీ లీడర్ష్, "ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫీషియంట్ యూనిట్" అనే ప్రతిష్ఠాత్మక టైటిళ్లు లభించాయి. ఈ సందర్భంగా జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ.. "ఎయిర్‌పోర్ట్ ప్రారంభం నాటి నుంచి, ఆర్జీఐఏ ఎనర్జీ సమర్థతను ప్రధాన శ్రద్ధగా




తీసుకుందన్నారు. ఆసియాలో మొదటి లీడ్ ప్లాటినమ్ సర్టిఫైడ్ ఎయిర్‌పోర్ట్ కూడా మనదేనని వివరించారు. పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరికి తెలుసుగా, కార్బన్ ఉత్సర్జన తగ్గించడానికి ఆపరేషనల్ సమర్థతను నిరంతరం మెరుగుపరుస్తూ ఉన్నామన్నారు. సంస్థ మొత్తం స్థాయిలో, ఎదురయ్యే ప్రతి క్షేత్రానికీ కట్టుబడి పని చేస్తామని వివరించారు. తాము 2050 నాటికి కార్బన్ న్యూట్రాలిటీ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో 3వ రోజు అన్నపూర్ణ దేవి అవతారం సందర్భంగా అన్నదానం చేసిన

**డాక్టర్ ఊదరి యాదగిరి**



**చౌటుప్పల్ సూర్య ప్రతినిధి : చౌటుప్పల్ మున్సిపాలిటీ 15** వ వార్డ్ తంగడపల్లి లో ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా 3వ రోజు అన్నపూర్ణ అమ్మవారి అవతారం సందర్భంగా డాక్టర్ ఊదరి యాదగిరి అన్నదానం చేయించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అన్నదానం, అనేది రెండు పదాలతో రూపొందించబడింది,'అన్నం' అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం. అన్నదానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు.ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం. బట్టలు, ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదు.అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదా మరొక ఆచారం లేదని భావిస్తారు. అన్నదానం అనేది మహాదానం. ఇది సనాతన ధర్మ సంప్రదాయంలో ముఖ్యమైన భాగం. అన్నదానం అనేది మానవునికి అన్నం పెట్టడానికే పరిమితం కాకుండా అన్ని జీవరాశులను ఆవరిస్తుంది. హిందూ గ్రంథాలలో అన్నదానం వైభవాన్ని చాటిచెప్పే అనేక కథలు ఉన్నాయి.వాటిలో పార్వతీ దేవి అన్నపూర్ణేశ్వరి దేవిగా కనిపించి శివునికి ఆహారం ఇవ్వడంలో ప్రముఖమైంది. అని డాక్టర్ యాదగిరి అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు డాక్టర్ కుటుంబ సభ్యులందరిని సన్మానించారు.

## మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**కోరుట్ల :** ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని వైద్యాధికారి ని డాక్టర్ స్వాతి లక్ష్మణ్ తెలిపారు.బుధవారం అల్లమయ్యగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన వైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే తమ యొక్క కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్, గైనకాలజిస్ట్ డాక్టర్ రూహి మంజూర్, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ ఇంతియాజ్ అలీ,జనరల్ సర్జరీ నిపుణులు డాక్టర్ అచ్యుత్ పాల్గొన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్మికులతో పాటు 114 మంది సద్వినియోగం చేసుకున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ స్వాతి లక్ష్మణ్, డాక్టర్ రాధా రాణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ మజీద్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సిటీ ఎన్ఐపిహెచ్ఎం సంయుక్తంగా పీజీ డిప్లమా కోర్స్



**గండిపేట : సూర్యా ప్రతినిధి** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఏయూ ) బుధవారం నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్ మెంట్(ఎన్ఐపిహెచ్ఎం) తో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాజేంద్రనగర్ పీజేటీఏయూ పరిపాలన భవనంలోని ఉపకులపతి చాంబర్ లో జరిగిన సమావేశంలోపీజేటీఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎన్ఐపిహెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ లు పరస్పరం అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు సంయుక్తంగా ఒక ఏడాది కాల పరిమితి కలిగిన పీజీ డిప్లమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ కోర్స్ ను పంటల ఆరోగ్య యజమాన్యంలో నైపుణ్యాభివృద్ధి తో కూడిన అంశాలతో ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా రూపొందించి ప్రారంభిస్తున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ ఒప్పందం జరగడం చాలా శుభ పరిణామమని అని జానయ్య అభివర్ణించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాల వల్ల రైతులు, విద్యార్థులు, బోధన సిబ్బందికి అత్యంత ప్రయోజనం కలుగుతుందని ఆయనన్నారు. తమ విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా పేరుగాంచిన కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ, వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలతో కూడా ఒప్పందం కుదుర్చుకొందని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, గ్రామీణ యువతకు ఒక నెల, మూడు నెలల వ్యవధితో స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నట్లు జానయ్య వివరించారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి గ్రామీణ యువతను సిద్ధం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి కల్పించి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు అందించే విధంగా ఈ స్వల్పకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు. పీజేటీఏయూ తో కలిసి నిర్వహించనున్న సంయుక్త పీజీ డిప్లమా కోర్సులో అనువర్తిత (అపిల్డ్) అంశాలకి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎన్ఐపిహెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ తెలిపారు. సాగులో రైతుల ఎదుర్కొంటున్న అధునాతన సవాళ్ళకి పరిష్కారాల్ని ఈ కోర్సు చూపుతుందని ఆయన తెలిపారు. కోర్సు చివరలో మూడు నెలలు ఇంటర్నన్ షిప్ కల్పించడం ద్వారా డిప్లొమా కోర్స్ చేసే అభ్యర్థులకీ పరిశ్రమల్లో పనిచేసే అవకాశాలు లభిస్తాయని తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. గత రెండేళ్లలో ఈ కోర్సు పూర్తి చేసుకున్న అందరికీ ఉద్యోగ అవకాశాలు లభించాయని హనుమాన్ సింగ్ వివరించారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో పీజేటీఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్, ఎన్ఐపిహెచ్ఎం రిజిస్ట్రార్ కుర్రా శ్రీనివాస్, విశ్వవిద్యాలయం, ఎన్ఐపిహెచ్ఎం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన చల్ గల్ విద్యార్థిని

**జగిత్యాల :** నిజామాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చల్ గల్ జడ్పి హైస్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతాదేవి తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ టోర్నీ కి చల్ గల్ జడ్పి స్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని, ఈ టోర్నీ లో తన ప్రతిభ ను కనబరస్తుందని హెచ్. ఎం. ఆశాభావం వ్యక్తం చేశారు. టోర్నీ కి ఎంపికైన విద్యార్థిని శిరీన్ ను హెచ్. ఎం. తోపాటు పి. డి. వెంకట లక్ష్మి, ఆ పాఠశాల చైర్మన్ నీరటి సుకన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి శాసనసభ్యులు**
**చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి :** మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామా ల్లో బుధవారం రూ. 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు చింత కుంట విజయరమణా రావు అందజేసి, వాటి నిర్మాణాలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుం దని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే




దక్కుతుందన్నా రు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నా రు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో ను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందు కు తీసుకువెళ్లే వీలుంటుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపం డు సంపత్, బొక్కలా సంతోష్, అర్కూటీ సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మన్, అశోక్, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించండి

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
**డ్రైవర్లు ప్రమాదాలు అరికట్టండి**
**కొత్తకోట సిఐ రాంబాబు**




**పెబ్బేరు సెప్టెంబర్24 ప్రభాత సూర్య** ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తకోట సిఐ రాంబాబు అన్నారు . పెబ్బేరు పట్టణంలోని ఆటో మరియు తుఫాన్ వాహనాల డ్రైవర్లకు పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన కల్పించారు.ట్రాఫిక్ అంతరాయాన్ని నియంత్రించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పోలీసులకు సహకరించాలని కోరారు.మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు.ప్రయాణికులను పరిమితికి మించి ఎకించవద్దని,వారితో మర్యాదగా మెలగాలని,అతి వేగంతో నడపొద్దని, ఎక్కడపడితే అక్కడ ఆపొద్దని అన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే అకతాయిలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.డ్రైవర్లంతా తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని,డ్రైవింగ్ లైసెన్స్-ఆర్‌సీ ఉంచుకోవాలని చెప్పారు.నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇటీవలి ప్రమాదాల్లో ఎక్కువగా ఆటోల కారణంగానే జరిగాయని చెప్పారు.కార్యక్రమంలో పెబ్బేరు 2వ ఎస్ఐ దివ్య రెడ్డి, ఏ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాసులు,పోలీస్ సిబ్బంది,వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**పెబ్బేరు సెప్టెంబర్ 24 ప్రభాత సూర్య** బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర అన్నారు. కళాశాలలో విద్యార్థినులు మరియు మహిళా అధ్యాపకులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి నృత్యాలు చేస్తూ, ఉత్సాహంగా ఆడారు. ప్రిన్సిపాల్ జయచంద్ర మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

**కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**
**తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ :** కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈరోజు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని పరిధిని దినదినం విస్తరిస్తూ దాదాపు 25 జిల్లాల్లో పటిష్టమైన సభ్యత్వం నాయకత్వం ఉందని వారు తెలిపారు.ఉండగా కొంతమంది అనధికారికంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరిట చెల్లుబాటు కానీ రిజిస్ట్రేషన్ లతో క్రీడాకారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీని నుండి కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారు నిర్వహించే పోటీలకు వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని వారు తెలిపారు. కాబట్టి బోగస్ సంఘాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కిక్ బాక్సింగ్ క్రీడా పట్ల వారికి అభిమానం ఉంటే తమతో కలిసి పని చేయాలని అంతేకానీ చెల్లుబాటు కానీ సంఘాలు పెట్టి క్రీడాకారుల మోసం చేయడం తగదన్నారు. అధికారికంగా అన్ని గుర్తింపులు ఉన్న తమ సంఘం కు సహకరించాలని క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు క్రీడా అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగ భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి

**జగిత్యాల ట్రాఫిక్,పట్టణ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ**

**జగిత్యాల :** దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆన్నారు.జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు,కేసు డైరీ, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 లీ 7 గస్తీ నిర్వహించాలని సూచించారు.

# తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే

-మొదటిపేజీ తరువాయి

డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారు.

**రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా?**

రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా? కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు..**

మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18.06.2025 నాడు ఏమన్నడు కృష్ణా బేసిన్ మీద 500 టిఎంసీలకు బ్లాంకెట్ ఎన్వోసీ ఇవ్వండి, ఆ తర్వాత ఏ ప్రాజెక్టులైన కట్టుకోండి అన్నడు. మొన్న సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే ముఖ్యమంత్రి ఏమంటడు.. కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటడు. ఉత్తం ఏమో 763 టిఎంసీల రైట్ షేర్ అంటడు, ముఖ్యమంత్రి ఏమో ఓ సారి 500 టీఎంసీ అంటడు. ఓసారి 904 టీఎంసీలు అంటడు. పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు అని హరీశ్‌రావు నిలదీశారు.

**నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు కేసీఆర్..**

కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు.. డబ్బా కొడుతున్నడు ఉత్తం. అదనపు టిఓఆర్ ప్రకారం, మేము కృష్ణా జలాల్లో మొత్తం 935 టీఎంసీల వాటా సాధించేందుకు గ్రౌండ్ తయారు చేసినం. 811 టీఎంసీలు, 195 సర్‌ప్లస్ వాటర్ షేర్, 45 టీఎంసీల పోలవరం వాటర్. ఇప్పుడు వీళ్లు ఏం అంటున్నరు 904 టీఎంసీలే మా న్యాయమైన వాటా అంటున్నరు. ఒక బాధ్యత లేదు, రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఉత్తం ఏమంటారు.. 512:299 నీటి వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందట. చారిత్రక అన్యాయాన్ని సరి చేస్తున్నరట. ఛీ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు. ముఖ్యమంత్రి అంతే, నీళ్ల మంత్రి కూడా అంతే. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

**తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ**



కృష్ణాలో 299:512 వాటా ఇచ్చి, తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. 18.10.2013 నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని అందులో క్లియర్‌గా ఉంటుంది. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299ని మేం ఒప్పుకోలేదు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. మేం 299 శాశ్వత ఒప్పందం చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము? సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో అవగాహన లేకుండా, పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తీర్పును ప్రభావితం చేయవా? 17.2.2025 నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ లో ఏముంది. అదే తాత్కాలిక ఒప్పందం వీళ్లు కూడా చేసుకున్నరు. దీని గురించి ఏమంటరు ఉత్తం? అందులో ఏముంది ఫైనల్ అవార్డు వచ్చే దాక 50:50 చేసుకుందామని మీ సెక్రెటరీ రాసిండు. అదే డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ 28 లెటర్లు రాసి అడిగింది.299 మేము ఒప్పుకోము అని ఎంత ప్రయత్నం చేసినం. పోరాడినం. ఇన్ని చెప్పాక కూడా 299 కు బిఆర్ఎస్ ఒప్పుకున్నది అని దుష్ప్రచారం చేసే వాళ్లను ఏమనాలో.. వాళ్లే చెప్పాలె అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి**

సమక్క సాగర్‌పై డబ్బా ప్రచారం.. సమ్మక్క సారక్క బ్యారేజ్‌కు మంత్రి ఉత్తమ్ అనుమతులు సాధించినట్టు చెప్పుకుంటున్నడు.

కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటున్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు.

**నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు**

ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. సమ్మక సాగర్ విషయంలో కాంగ్రెస్ చేసిందేం లేదు. అంతా డంబాచారం, డబ్బా ప్రచారం. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. తెలంగాణ కాంగ్రెస్, కర్ణాటక కాంగ్రెస్ కలిసి చేస్తున్న ద్రోహం ఇది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదు. కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? బనకచర్ల రూపంలో కృష్ణా నీళ్లను ఏపీ కొల్లగొడితే మౌనం. ఇప్పుడు కర్ణాటక కొల్లగొడుతుంటే మౌనం. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కోటీ 33 లక్షల ఎకరాల్లో పంటలు

హైదరాబాద్

రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగా రికార్డు స్థాయిలో వివిధ రకాల పంటలు 100 శాతానికి పైగా సాగయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 1.32 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించగా, అంతకన్నా ఎక్కువగా 1.33 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవడం గమనార్హం. గత సంవత్సరం వానాకాలం సీజన్‌లో 1.28 కోట్ల ఎకరాల్లో పంటలను వేయగా, ఈసారి సుమారు 5 లక్షల ఎకరాల్లో అధికంగా సాగు చేశారు. ఇందులో అత్యధికంగా వరి అంచనాల కన్నా 5 లక్షల ఎకరాల్లో అధికంగా సాగైంది. 62.47 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించగా, అందుకు భిన్నంగా ఏకంగా 67.30 లక్షల ఎకరాల్లో (107 శాతం) వరి సాగైంది. వరి తరువాత అత్యధికంగా పత్తి 46 లక్షల ఎకరాల్లో సాగవడం గమనార్హం. అంటే ఈ రెండు పంటల విస్తీర్ణమే ఏకంగా 1.13 కోట్ల ఎకరాలు. మిగతా అన్ని పంటలు కలిపి మరో 20 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి.

**పెరిగిన మొక్కజొన్న సాగు విస్తీర్ణం**



రాష్ట్రంలో ఈసారి మొక్కజొన్న కూడా అంచనాను మించి సాగైంది. రాష్ట్రంలో 5.21 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతుందని అంచనా వేయగా, 6.44 లక్షల ఎకరాల్లో ఈ పంటను సాగు చేశారు. ఆరుతడి పంటగా మెట్ట ప్రాంతాల్లోనే కాకుండా సాగునీరు లభ్యత ఉన్న చోట కూడా ఈసారి మొక్కజొన్నను సాగు చేయడం గమనార్హం. గత సంవత్సరం 5.23 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న వేయగా, ఈసారి 1.20 లక్షల ఎకరాల్లో అధికంగా సాగు చేశారు. మొక్కజొన్న తరువాత అధికంగా కందులు 4.91 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సోయాబీన్ కూడా ఈసారి అధికంగానే సాగైంది. ఇవి కాకుండా వేరుశనగ, పెసర, జొన్న, మినుములు వంటి పంటలను కూడా సాగు చేసినప్పటికీ విస్తీర్ణం కొన్ని వేల ఎకరాల్లోనే ఉంది. కాగా ఈసారి చెరుకు పంట గత సంవత్సరం కన్నా దాదాపు రెండింతలు 35,641 ఎకరాల్లో సాగవడం విశేషం. నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో చెరుకును సాగు చేసినట్లు తెలుస్తోంది.

## నేడో, రేపో రిజర్వేషన్ల జీవో?

-మొదటిపేజీ తరువాయి

అవకాశాలు కూడా కొట్టిపారేయలేమని అధికారవర్గాల సమాచారం. కాగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి జీవో జారీ అయ్యి తమకు అందిన వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆగమేఘాలపై ఎన్నికల షెడ్యూల్ జారీ చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. మరుసటిరోజు నోటిఫికేషన్‌ను విడుదల చేయొచ్చునని తెలుస్తోంది.

**పీఆర్ శాఖ కసరత్తు ముమ్మరం**

బుధవారం సచివాలయంలోని పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో.. పీఆర్ఆర్‌డీ డైరెక్టర్, ఇతర అధికారులు ఇప్పటికే ఖరారైన రిజర్వేషన్లకు అనుగుణంగా జీవో జారీకి కసరత్తు నిర్వహించినట్టు తెలిసింది. బుధవారంలోగా రిజర్వేషన్ల ఖరారు సమాచారాన్ని అందించాలంటూ కలెక్టర్లను పంచాయతీరాజ్ శాఖ ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా ఈ మేరకు అందిన సమాచారాన్ని అధికారులు క్రోడీకరించి పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అంతకుముందు జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన రిజర్వేషన్ల ఖరారు చేసిన కసరత్తును బుధవారం సైతం సీఎస్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షించారు.

**ఎన్నికలు అసలు ఉంటాయా?**

స్థానిక ఎన్నికలకు వివిధ శాఖల పరంగా సన్నాహాలు ముమ్మరంగా సాగుతుండగా.. మరోవైపు అసలు స్థానిక ఎన్నికలు ఉంటాయా? అనే సందేహాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. బీసీలకు 42 శాతం జీవో న్యాయస్థానాల్లో నిలబడకపోయినా, ఇతరత్రా ఆటంకాలు ఏవైనా ఎదురైనా ఎన్నికలు ఆగే అవకాశం ఉందని అంటున్నారు. అయితే ఈ నెలాఖరుకల్లా ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు జరుగుతున్న కసరత్తును, రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టుకు తెలియజేసి..ఎన్నికల నిర్వహణకు మరింత గడువు అంటే నవంబర్ ఆఖరులోగా నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతికోరే అవకాశం ఉందని అంటున్నారు.

**రిజర్వేషన్ల ఖరారు ఇలా..**

నూతన పీఆర్ చట్టానికి అసెంబ్లీ ఆమోదించిన సవరణలకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఎంపిపి అధ్యక్షులు, జెడ్‌పిటీసీలు, జెడ్పీ ఛైర్మన్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఎస్టీ, ఎస్సీ, బీసీలు ఇలా అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. ఈ ఏరియాల్లోని మండల అధ్యక్షుల పదవులన్నీ కూడా ఎస్టీలకే రిజర్వ్ చేశారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారును పంచాయతీరాజ్ కమిషనర్, మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలను జిల్లా కలెక్టర్లు, మండలాల్లో ఎంపీటీసీ రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా...బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు.

## జీతాలకు 20 శాతం

-మొదటిపేజీ తరువాయి

హరియాణా, గోవా రాష్ట్రాలు..ఉద్యోగుల జీతాల కోసం 20% కంటే ఎక్కువగా వెచ్చించాయి. కేవలం 4 రాష్ట్రాలు (గుజరాత్, కర్ణాటక, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర) మాత్రం 10%కంటే తక్కువ ఖర్చు పెట్టాయి. ఈ రెండు జాబితాల్లోనూ తెలంగాణ లేదు. 2022%–%23లో రాష్ట్రం ఉద్యోగుల జీతాల కోసం 13.38% ఖర్చు పెట్టింది. పింఛన్ల కోసం ఈ ఏడాదిలో 5 రాష్ట్రాలు 15% అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టగా, 14 రాష్ట్రాలు 10%–%15% వెచ్చించాయి. తెలంగాణలో మాత్రం ఉద్యోగుల పింఛన్ కోసం 8.21% ఖర్చయింది.

‘ అప్పులకు వడ్డీల కింద వెచ్చించడంలో తెలంగాణ దేశంలోనే 9వ స్థానంలో ఉంది. 2022%–%23లో జరిగిన మొత్తం ఖర్చులో 11.33% నిధులను వడ్డీల కింద రాష్ట్రం చెల్లించింది. ‘ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను తెలంగాణ ఎక్కువగా జీతాలు, ఇతర ఖర్చుల కోసం వినియోగిస్తోంది. 2022%–%23లో 36 శాతం గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను స్థానిక సంస్థల ఉద్యోగులకు జీతాలు, ఇతర ఖర్చుల కోసం వినియోగించగా, ఆస్తుల కల్పన కోసం కేవలం 0.003 శాతం మాత్రమే వెచ్చించింది.

‘ సబ్సిడీల రూపంలో అత్యధికంగా పంజాబ్ 16.93% ఖర్చు పెట్టగా, అరుణాచల్ ప్రదేశ్ ఒక్క రూపాయి కూడా సబ్సిడీల కోసం ఇవ్వలేదని కాగ్ గణాంకాలు చెబుతున్నాయి. సబ్సిడీల కోసం ఎక్కువ ఖర్చు పెడుతున్న రాష్ట్రాల్లో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లు ఉన్నాయి. తెలంగాణ 2022%–%23లో సబ్సిడీల కోసం 5% నిధులను వెచ్చించింది.

‘ ఏడాది మొత్తం పెట్టిన ఖర్చులో భారీ ప్రాజెక్టుల కోసం తెలంగాణ ఖర్చు పెట్టింది 7.31%మాత్రమే.

‘ షేర్లు, ఈక్విటీలు, సెక్యూరిటీలు, టర్మ్ డిపాజిట్లు, ఇతర పెట్టుబడుల కోసం ఆ ఏడాదిలో పెట్టిన మొత్తం ఖర్చులో తెలంగాణ కేవలం 0.09% మాత్రమే వెచ్చించింది.

## నియామకాలు జరుపుకోవచ్చు



హైదరాబాద్

గ్రూప్–1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ర్యాంకులను రద్దు చేస్తూ.. మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దాలన్న సింగిల్ బెంచ్ తీర్పును బుధవారం డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. దీంతో గ్రూప్–1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది.

గ్రూప్–1 ర్యాంకర్లకు ఊరట ఇస్తూ నియామకాలు జరుపుకోవచ్చని.. అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది.

గ్రూప్–1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. ఆ ర్యాంకులను రద్దు చేస్తూ ఈ నెల 9వ తేదీన సంచలన తీర్పు ఇచ్చింది. తిరిగి రీవాల్యుయేషన్ నిర్వహించాలని, కుదరకుంటే రీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలంటూ రిక్రూట్‌మెంట్ బోర్డుకు 8 నెలల గడువు విధించింది. ఈ తీర్పుతో ర్యాంకర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా.. మరోవైపు టీజీపీఎస్సీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ రిట్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ తీర్పును అసంబద్ధంగా అడ్వొకేట్ జనరల్ వాదించారు. 14 ఏళ్ల తర్వాత గ్రూప్–1 నిర్వహించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా పరీక్ష నిర్వహించింది. గ్రూప్–1 నిర్వహణ రూల్స్‌లో.. రీవాల్యుయేషన్ అనేది లేదు. కేవలం రీకౌంటింగ్ మాత్రమే ఉంది. కాబట్టి ఈ తీర్పు సహేతుకం కాదు అని డివిజన్ బెంచ్(%వశ్రీఖఅస్త్రుఖఋ ఎఱఅస్త్రప్ట జశిబతీ ఱఆజఱఆఱశీఅ దీవఅఛ్త్ర%) దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ నియమకాలు జరుపుకోవచ్చని క్లియరెన్స్ ఇచ్చింది.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# మోదీ సర్కార్‌కు చట్టబద్ధత లేదు

పట్నా

ఎన్నికల్లో బీజేపీయే గెలిచేలా వ్యవస్థీకృతంగా జరుగుతున్న ఓట్ల చోరీ కుట్ర బయటపడిందని.. అలా ఏర్పడిన ఈ ప్రభుత్వానికి ఎలాంటి నైతిక, రాజకీయ చట్టబద్ధత లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఓట్ల చోరీ వ్యవహారంతో ప్రజాస్వామ్యంపై ప్రజల్లో ఉన్న నమ్మకం సడలిపోతోందని వ్యాఖ్యానించింది. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) మన ప్రజాస్వామ్యానికి ముప్పు అని.. ఓటర్ల జాబితాల్లో అక్రమాల కోసం బీజేపీ చేస్తున్న మోసమని అభివర్ణించింది. దేశ ప్రజలు దీనంతటినీ గమనించాలని.. ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చింది. 'ఓట్ చోర్.. గద్దీ చోడ్ (ఓట్ల దొంగ.. గద్దె దిగు)' నినాదం ఇప్పుడు బిహార్‌లో ఇంటింటా వినిపిస్తోందని, రేపు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని పేర్కొంది. ఈ మేరకు బిహార్‌లోని పాట్నాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో రెండు తీర్మానాలు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో అగ్రనేత రాహుల్ గాంధీ, సీనియర్లు అజయ్ మాకెన్, కేసీ వేణుగోపాల్, జైరామ్ రమేశ్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి దామోదర, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకునే సీడబ్ల్యూసీ సమావేశాలను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిహార్‌లో నిర్వహించడం ఇదే మొదటిసారి.



**రాహుల్‌కు సెల్యూట్ చేస్తున్నాం..**

ఓటు చోరీ వ్యవహారంతో దేశ ప్రజల్లో ప్రజాస్వామ్యంపై నమ్మకం సడలిపోతోందని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. "బీజేపీ గెలిచేలా వ్యవస్థీకృతంగా, క్రమపద్ధతిలో జరుగుతున్న కుట్ర బయటపడింది. ఇలా ఓట్ల చోరీతో ఏర్పడిన ఈ ప్రభుత్వానికి ఎలాంటి నైతిక, రాజకీయ చట్టబద్ధత లేదు. నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, ధరల పెరుగుదల, విద్య, వైద్య వ్యవస్థల విధ్వంసం వంటివేవీ బీజేపీకి పట్టవు. ఎందుకంటే తాము ప్రజలకు సేవ చేసి ఓట్లు పొందాల్సిన అవసరం లేదని, ఓట్ల చోరీతో గెలిచేయవచ్చని వారికి తెలుసు. అలాంటి ఓటు చోరీపై ధైర్యంగా పోరాడుతూ, అవకతవకలను బయటపెడుతున్న రాహుల్ గాంధీకి సెల్యూట్ చేస్తున్నాం" అని తెలిపింది. ఇప్పుడు ఓటు చోరీ చేస్తున్నవారు భవిష్యత్తులో ప్రజల గౌరవాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులనూ చోరీ చేస్తారని విమర్శించింది. సమావేశం అనంతరం జైరామ్ రమేశ్ మీడియాతో మాట్లాడారు. "వచ్చే నెలలో రాహుల్ గాంధీ ఓటుచోరీపై మరిన్ని కీలక అంశాలను బయటపెడతారు. ఎన్డీయే ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. తెలంగాణలో సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించిన ఐదు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు నెలల్లో బిహార్‌లో మహాఘట్‌బంధన్ కూటమి అధికారంలోకి రావడం ఖాయం" అని పేర్కొన్నారు.

**మోదీ 'కౌగిలింతల దౌత్యం' బెడిసికొట్టింది**

గత పదేళ్లలో భారత విదేశాంగ విధానం కుప్పకూలిపోయిందని.. మోదీ 'కౌగిలింత దౌత్యం' బెడిసికొట్టిందని కాంగ్రెస్ విమర్శించింది. దౌత్యపరంగా మన దేశం ఒంటరిదైపోయిందని, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోలేని దుస్థితిలో పడిందని తీర్మానంలో ఆరోపించింది. "ఎన్డీయే ప్రభుత్వం అటు అమెరికా, ఇటు చైనాల మధ్య ఊగిసలాడుతూ తెలివితక్కువగా వ్యవహరించింది. మిత్రదేశం అంటూనే భారత్‌పై ట్రంప్ భారీగా టారిఫలు విధించారు. హెచ్1బీ వీసాల విధానాన్ని కఠినతరం చేశారు. దీనికి ప్రతిగా మోదీ ప్రభుత్వం చైనా వైపు మళ్లింది. ఇది మరింత ప్రమాదకరం. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా ఆయుధాలు అందించింది" అని పేర్కొంది. అమెరికా జబ్బు కంటే..చైనా పేరిట వేస్తున్న మందు మరింత ప్రమాదకరమని అభివర్ణించింది.

**మోదీ ప్రభుత్వ పతనానికి నాంది: ఖర్గే**

బిహార్‌లో జరగనున్న ఎన్నికలు భవిష్యత్తులో కేంద్రంలో మోదీ అవినీతి ప్రభుత్వ పతనానికి నాంది పలకనున్నాయని ఖర్గే పేర్కొన్నారు. ఓట్ల చోరీ, ఆర్థిక వ్యవస్థ మందగమనం, నిరుద్యోగం, సామాజిక విభజన, స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలను బలహీనం చేయడం వంటివాటితో దేశం అల్లకల్లోలం అవుతోందని ఆరోపించారు. అయితే, బిహార్‌లో మిత్రపక్షాలపై పెత్తనం చేసేందుకే పాట్నాలో సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించారని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. దీనిని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా ఖండించారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో ఈబీసీలకు చట్టం: రాహుల్**

బీసీల్లో మరింత వెనుకబడిన కులాల (ఈబీసీ) వారి కోసం.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం తరహాలో ప్రత్యేక చట్టం తెస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. బిహార్‌లోని పాట్నాలో సీడబ్ల్యూసీ భేటీ అనంతరం 'ఈబీసీలకు న్యాయ సంకల్పం' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ మాట్లాడారు. బిహార్ జనాభాలో ఎక్కువశాతం ఉన్న ఈబీసీల కోసం 10 ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. ఈబీసీ అట్రాసిటీస్ చట్టం తెస్తామని, స్థానిక ఎన్నికల్లో వారి రిజర్వేషన్లను 30శాతానికి పెంచుతామని, ప్రభుత్వ కాంట్రాక్టుల్లోనూ రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు.

# ప్రయాణం... భారమే

**ముంబై :** అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించ గానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం. ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.




**ప్రయాణం...భారమే**

మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి.2025 సెప్టెంబర్?అక్టోబర్ మధ్య ?ఇఅమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా, ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి?మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.

**ఈ ఏడాది ధరల ట్రెండ్స్..**

ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీక్‌డేస్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495?670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్ల) వరకు పెరిగే అవకాశం. మంగళవారం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి. డల్లాస్ ధరలు రెండు రోజుల క్రితం రూ.49,500? రూ.60 వేలు నుంచి స్థిరంగా 590? 715 డాలర్ల రేంజ్‌లో ఉన్నాయి. 2025లో ఫ్లైట్ ధరలు 2?3% పెరిగే అవకాశం.

## సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి

ప్రపంచ దేశాలపై సుంకాలతో అమెరికా విరుచుకుపడుతుండటం, మార్కెట్లు అనిశ్చితులకు గురవుతున్న వేళ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరఫరా గొలుసును సుస్థిరపరచుకోవడం ద్వారా సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలని గ్లోబల్ సౌత్ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఐరాస సాధారణ సభ 80వ సెషన్‌లో భాగంగా భావసారూప్యత కలిగిన దక్షిణాది దేశాల ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మహమ్మారి నుంచి తేరుకోక ముందే ఉక్రెయిన్, గాజా యుద్ధాలు మొదలు ప్రతికూల వాతావరణ సంఘటనలు, అస్థిర వాణిజ్యం.. పెట్టుబడుల ప్రవాహం, వడ్డీ రేట్లలో అనిశ్చితితోపాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాలో గణనీయ క్షీణత కనిపించడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ స్థాయిలో ఆందోళనలు, ప్రమాదాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్లోబల్ సౌత్ దేశాలు బహుపాక్షికత వైపు చూడడం సహజమేనని అన్నారు. దురదృష్టవశాత్తు ఇక్కడ కూడా నిరాశాజనకంగా కనిపిస్తోందని, బహుపాక్షికత అనే భావనపై దాడులు, అంతర్జాతీయ సంస్థలు అసమర్థంగా మారడం లేదా వనరుల కొరతను ఎదుర్కోవడం సమస్యలను మరింత పెంచుతున్నాయన్నారు. సంస్కరణల ఆలస్యంతో మూల్యం చెల్లించడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వ్యవస్థలో తగిన ప్రాధాన్యం కోసం గ్లోబల్ సౌత్ దేశాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛాయుత ఆర్థిక పద్ధతులను అనుసరించడంతోపాటు దక్షిణాది వాణిజ్యాన్ని (%హశీబ్ష్త్ర-చాశీబ్ష్త్ర తీుఎవ%) పెంచుకోవడం, సాంకేతిక సహకారం అందించుకోవడం వంటివి ఎంతో ముఖ్యమని జైశంకర్ స్పష్టం చేశారు.

## రష్యా 'పేపర్ టైగర్' కాదు.. 'బేర్'
## ట్రంప్‌నకు క్రెమ్లిన్ కౌంటర్



ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా యుద్ధం చేస్తున్న రష్యా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై క్రెమ్లిన్ స్పందించింది. ఈ సందర్భంగా రష్యా 'పేపర్ టైగర్'గా (పైకి బలంగా కనిపించినప్పటికీ బలహీనంగా ఉందని) మారిందని ట్రంప్ వ్యాఖ్యలకు దీటుగా బదులిచ్చింది. మాస్కో 'బేర్' అని.. 'పేపర్ బేర్' ఉండదంటూ వ్యాఖ్యానించింది. "రష్యా పులి కాదు.. బేర్‌తో ఎక్కువ సంబంధం ఉంది. పేపర్ బేర్ మనుగడలో లేదు. రష్యా ఆర్థికంగా బలంగా ఉంది. ఉక్రెయిన్‌లో తమ బలగాలు పైచేయి సాధిస్తున్నాయి" అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. నష్టాన్ని తగ్గించేందుకు అత్యంత జాగ్రత్తగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ క్రమంలో తమ సైన్యం సామర్థ్యాలను తక్కువ అంచనా వేయొద్దని, వ్యూహాలకు అనుగుణంగా నడుచుకుంటున్నాయని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే శాంతి ఒప్పందానికి తన వంతు ప్రయత్నాలు చేసిన ట్రంప్.. తాజాగా స్వరం మార్చినట్లు కనిపించింది. ఐరాస సాధారణ సభ సమావేశాల సందర్భంగా ట్రంప్‌తో జెలెన్స్కీ భేటీ అయ్యారు. అనంతరం ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. మూడున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసిందన్నారు. గతంలో కోల్పోయిన భూభాగాన్ని ఉక్రెయిన్ తిరిగి పొందగలదన్నారు. యుద్ధం వల్ల రష్యాకు భారీగా ఖర్చవుతోందని, చమురు విక్రయంతో నిధులు సమకూర్చుకోవడం మాస్కోకు కష్టంగా మారిందన్నారు.

## భగ్గుమన్న లద్దాఖ్

లేహ్

లద్దాఖ్‌లో ఆందోళనకారులు రెచ్చిపోయారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించడంతో పాటు ఆరో షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్లతో ప్రారంభించిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. బుధవారం లేహ్ నగరంలో ఆందోళనకారులు విధ్వంసం సృష్టించారు. స్థానిక బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టారు. పోలీసులతోనూ ఘర్షణకు దిగారు. వారిపై రాళ్లు రువ్వారు. దీంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించారు. లాఠీచార్జి చేశారు. ఈ హింసాత్మక ఘటనల్లో నలుగురు మరణించగా, 22 మంది పోలీసులు సహా 70 మందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. నిరసనలు హింసగా మారడంతో కేంద్ర ప్రభుత్వం లేహ్‌లో ఆంక్షలు విధించింది. నిరసనలు, ఎక్కువ మంది గుమిగూడడంపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని ఎన్డీయే ప్రభుత్వం 2019, ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆ తర్వాత జమ్మూకశ్మీరు, లద్దాఖ్‌లకు రాష్ట్ర హోదా కల్పించాలన్న డిమాండ్లు వచ్చాయి. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలో చేర్చాలని స్థానికులు ఆందోళన చేస్తున్నారు. ఈ డిమాండ్లతో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ నేతృత్వంలో 15 మంది నిరాహార దీక్ష ప్రారంభించారు. వారిలో ఇద్దరి ఆరోగ్యం క్షీణించడంతో బలవంతంగా ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో వాంగ్‌చుక్ మంగళవారం తన నిరశనను విరమించారు. హింసకు పాల్పడవద్దని ఆందోళనకారులకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో 'లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ)'కి చెందిన యువజన విభాగం ఆందోళనలకు పిలుపునిచ్చింది. బుధవారం కొందరు నిరసనకారులు పోలీసులపైకి రాళ్లు విసరడంతో హింస మొదలైంది. నిరసనకారులు బీజేపీ కార్యాలయానికి, సెక్రటేరియట్ భవనానికి నిప్పు పెట్టారు. ప్రజల డిమాండ్లపై చర్చించేందుకు అక్టోబరు 6న సమావేశానికి రావాలంటూ కేంద్రం లద్దాఖ్ ప్రతినిధులను ఆహ్వానించిన సమయంలో ఈ హింస చోటుచేసుకోవడం గమనార్హం. కాగా, లద్దాఖ్‌లో హింసకు కారణం పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ అని కేంద్ర హోం శాఖ ఆరోపించింది. "అరబ్ ప్రజాస్వామ్య ఉద్యమాలు, నేపాల్‌లో జెన్-జీ ఉద్యమాలను ప్రస్తావిస్తూ వాంగ్‌చుక్ రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనలతో రెచ్చిపోయిన అల్లరిమూకలు హింసకు పాల్పడ్డారు" అని పేర్కొంది.

**రాజ్యాంగ భద్రతల కోసం..!**

కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను లద్దాఖ్ ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర హోదాతో పాటు లద్దాఖ్‌ను ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతున్నారు. అలాగే లేహ్, కార్గిల్‌కు వేర్వేరు లోక్‌సభ స్థానాలు ఉండాలని, లద్దాఖ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. వాంగ్‌చుక్ పదేపదే నిరాహార దీక్షలకు దిగడంతో లద్దాఖ్ ప్రజల ఉద్యమం వెలుగులోకి వచ్చింది. తాజాగా ఆయన ఈ నెల 10 నుంచి 35 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. కానీ, ఆందోళనలు హింసాత్మకం కావడంతో మంగళవారం దీక్షను విరమించారు.

## బిజినెస్

# ఒకే రోజు భారీగా పెరిగిన పసిడి ధర!



ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు, ప్రపంచ సంకేతాల మధ్య బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధర మంగళవారం ఒకే రోజు రూ.2,700 పెరిగి తులానికి రూ.1,18,900 చేరి సరికొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. మరో వైపు యూఎస్ హెచ్1బీ వీసా ఫీజు పెరుగుదల కారణంగా రూపాయి కొత్త కనిష్ఠానికి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.2,650 పెరిగి 10 గ్రాములకు రూ.1,18,300 జీవితకాల గరిష్ఠానికి చేరుకుంది. అదే సమయంలో వెండి సైతం భారీగా పెరిగింది. రూ.3,220 పెరిగి కిలోకు రూ.1,39,600 చేరి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తూ రూపాయి పతనం కావడంతో బంగారం, వెండి ధరలు పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 47 పైసలు తగ్గి 88.75 వద్ద కనిష్టానికి చేరుకుంది. హెచ్1బీ వీసాల ఫీజులు భారీగా పెరగడంతో విదేశీ మూలధనం ఉపసంహరించుకుంటున్నారని.. ఇది భారత ఐటీ సేవల ఎగుమతులకు పెద్ద దెబ్బగా నిపుణులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో అక్టోబర్‌లో డెలివరీ కోసం గోల్డ్ ఫ్యూచర్స్ రూ.520 పెరిగి 10 గ్రాములకు రూ.1,12,750 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి పెరిగింది. అదే సమయంలో డిసెంబర్ కాంట్రాక్ట్ రూ.530 పెరిగి 10 గ్రాములకు రూ.1,13,750కి చేరుకుంది. ఇది సరికొత్త రికార్డు ధర. ఇక వెండి ధరలు సైతం పెరుగుతూ సరికొత్త జీవనకాల గరిష్ఠానికి పెరిగాయి. డిసెంబర్ డెలివరీ కోసం వెండి ఫ్యూచర్స్ రూ.461 పెరిగి కిలోకు రూ.1,34,016 పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. వచ్చే ఏడాది మార్చిలో డెలివరీ చేయాల్సిన వెండి ఫ్యూచర్స్ వీజశలో రూ.508 పెరిగి కిలోకు రూ.1,35,397 వద్ద ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. బులియన్ మార్కెట్‌లో ర్యాలీకి అనేక కారణాలున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత ఒకటి. రాబోయే రోజుల్లో మరింత కోత విధించే అవకాశం ఉందని అంచనాలున్నాయి. అదే సమయంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సైతం ఓ కారణం కాగా.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు సైతం పెద్ద ఎత్తున బంగారం కొంటుండడం కూడా కారణం. బంగారం, వెండి ధరలు తగ్గే సంకేతాలు కనిపించడం లేదని.. బంగారం, వెండి ధరలు కొత్త రికార్డులను చేరుకున్నాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్ కోత విధించడం.. ఈ సంవత్సరం చివరినాటికి మరింత కోతలు విధించే అవకాశం ఉందన్న అంచనాలు సెంటిమెంట్‌ను బలపరిచాయని కలాంత్రి పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఒకశాతం కంటే ఎక్కువ పెరిగి 3,791.10 డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. స్పాట్ వెండి ఔన్సుకు 0.57 శాతం పెరిగి 44.32 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. హైదరాబాద్‌లో ధరల విషయానికి వస్తే 24 క్యారెట్ల పసిడి రూ.1,15,690 ఉండగా.. 22 క్యారెట్ల పుత్తడి రూ.1,06,050 ధర పలుకుతున్నది. ఇక వెండి రూ.1.50లక్షల వద్ద కొనసాగుతున్నది.

### ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జీఎస్టీ తగ్గింపులను పర్యవేక్షిస్తున్న కేంద్రం



జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి అన్ని రకాల నిత్యావసరాలు, వస్తువులు మొదలుకొని బైకులు, కార్ల వరకు ధరలు తగ్గాయి. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనాలను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కస్టమర్లకు బదిలీ చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వాటిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ధరల మార్పులకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోందని, వచ్చిన ఫిర్యాదులను తక్షణం స్పందించడం వీలవదు. సెప్టెంబర్ 30 నాటికి క్షేత్ర స్థాయిలో జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు అమలు గురించి నివేదిక వస్తుందని వివరణ ఇచ్చింది. ఇటువంటి ఫిర్యాదులపై మొండిగా స్పందించకూడదని కోరుకుంటున్నామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫిర్యాదుల కోసం యాంటీ-ప్రాఫిటీరింగ్ మెకానిజం ప్రారంభించబడనప్పటికీ, ప్రభుత్వం ధరలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది. చాలా కంపెనీలు స్వయంగా ముందుకు వచ్చి ధరలను తగ్గించాయని, పన్ను తగ్గింపు ప్రయోజనాలను అందజేస్తున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. కాగా, ఈ నెల ప్రారంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలోని కౌన్సిల్ జీఎస్టీ చట్టంలో శ్లాబుల సంఖ్యను రెండుకు తగ్గించింది. దీంతో ప్రస్తుతం అన్ని రకాల వస్తువులు, సేవలపై 5 శాతం, 18 శాతం పన్నులు అమలవుతాయి. లగ్జరీ, పొగాకు, అల్కాహాల్‌పై అత్యధికంగా 40 శాతం పన్ను విధించిన సంగతి తెలిసిందే.

### దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచాలి



ఎగుమతులను పెంచి, దిగుమతులను తగ్గించుకోవడం జాతీయవాదానికి అత్యంత ముఖ్యమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. జ్ఞానం, పరిశోధనలో ముందుకు సాగే ఏ దేశమైనా 'విశ్వగురు'గా నిలుస్తుంది. విద్య, ఆవిష్కరణలను దేశ అభివృద్ధితో అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్‌ను విశ్వగురువుగా మార్చడానికి అతి ముఖ్యమైనది విజ్ఞానం. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశం జ్ఞానం, పరిశోధన కారణంగానే ఎదుగుతున్నాయి. రక్షణ, వ్యవసాయం, సమాచార సాంకేతిక రంగాలలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. గతంలో సైనికులు, ట్యాంకులతో యుద్ధాలు జరిగేవని, ఇప్పుడు డ్రోన్లు, క్షిపణులను ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇది ప్రపంచ డైనమిక్స్‌లో జ్ఞానం ఆధారిత వ్యూహాల వైపు మార్పును సూచిస్తుందని అన్నారు. మనం ఇప్పటికే ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారాం. ప్రపంచంలో మూడవ అతిపెద్దదిగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యాన్ని సాధించాలంటే విజ్ఞానం, పరిశోధనలపై దృష్టి సారించాలి. వాటిని అభివృద్ధి చేస్తూనే, అందరి జీవితాలకు అన్వయించేలా విద్యనందించాలి. యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది. మనం దిగుమతి చేసుకునే వస్తువులు... వాటిపై పరిశోధనలు నిర్వహించడం, దిగుమతులను తగ్గించడం, ఎగుమతులను పెంచాలని గడ్కరీ పేర్కొన్నారు.

# త్వరలో 350సీసీ సామర్థ్యంతో ట్రయంఫ్ బైకులు




ఇటీవల భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా 350సీసీ బైకులపై పన్ను రేట్లను తగ్గించింది. ఇదే సమయంలో ఆపైన సీసీ సామర్థ్యం ఉన్న బైకులు లగ్జరీ విభాగం కింద 40 శాతం పన్ను విధించింది. దీంతో ప్రముఖ టూవీలర్ తయారీ కంపెనీలు ట్రయంఫ్, కేటీఎం అధిక పన్ను సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే, ఈ బ్రాండ్ బైకులను భారత మార్కెట్లోకి అందిస్తున్న బజాజ్ పెంచిన పన్ను భారాన్ని తాము భరిస్తామని వెల్లడించింది. అయితే, భవిష్యత్తులో ఈ సమస్యను పరిష్కరించేందుకు బజాజ్ పెద్ద ప్రణాళికలు కలిగి ఉన్నట్టు సమాచారం. కొత్త జీఎస్టీ రేట్ల గురించి ప్రకటన వెలువడిన తర్వాత, బజాజ్ భారత మార్కెట్లో ట్రయంఫ్‌కు చెందిన 400 మోడళ్ల బైకుల 399సీసీ ఇంజిన్‌లో చిన్న వెర్షన్ తీసుకురావాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. జీఎస్టీ పన్నుల ఆధారంగా వీటిని 350సీసీ పరిధిలోకి వచ్చేలా రూపొందించే అవకాశం ఉంది. కొత్త ఇంజిన్ చిన్న బోర్‌తో పనిచేస్తుంది. 40 శాతానికి, 18 శాతానికి మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటంతో 350సీసీ కేటగిరీకి సరిపోయేలా కొత్త స్కేల్డ్-డౌన్ ఇంజిన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం 399సీసీ బైకు 40హెచ్‌పీ, 37.5 టార్క్‌తో పనిచేస్తుండగా, కొత్తగా రూపొందించే బైకులో పవర్‌ను 3-5 హెచ్‌పీ తగ్గించవచ్చు. అయితే, టీ4 మోడల్ బైక్ ఇప్పటికే 31హెచ్‌పీ, 36 టార్క్‌తో ఉంది. కాబట్టి ఈ బైక్ ఇంజిన్ సమార్థ్యాన్ని ఎంత మేరకు తగ్గిస్తారనేది ఆసక్తికరం. అధిక పన్నుల సవాళ్లను అధిగమించేందుకు, ఇప్పటికే ఈ కేటగిరీలో అధిక మార్కెట్ వాటా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్‌తో పోటీకి కూడా అవకాశం ఉండటంతో బజాజ్ ఆ దిశగా మార్పులు చేయనుంది. ట్రయంఫ్‌తో పాటు కేటీఎం బైకుల్లోనూ ఇదే తరహా మార్పులకు బజాజ్ సిద్ధమవుతోంది.

## స్పోర్ట్స్

# ఆస్ట్రేలియాపై వైభవ్ విధ్వంసం..
# అత్యధిక సిక్సర్లతో 'ఆల్‌టైమ్ రికార్డు'






ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయంగానూ అదరగొడుతున్నాడు. అండర్ -19 విభాగంలో రెచ్చిపోయి ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ మరో రికార్డు బద్ధలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న యూత్ వన్డేలో మెరుపు హాఫ్ సెంచరీ బాదిన వైభవ్.. అత్యధిక సిక్సర్లతో మరో ఫీట్ సాధించాడు. మాజీ టీమిండియా ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. ఆస్ట్రేలియా పర్యటనలో తనదైన స్టయిల్లో విధ్వంస రచన చేస్తున్నాడు 14 ఏళ్ల వైభవ్. ఐపీఎల్ 18వ సీజన్ ఫామ్ కొనసాగిస్తూ .. ఇప్పటికే ఈ సిరీస్‌లో రెండు మ్యాచుల్లో 40 ప్లస్ స్కోర్‌తో మెరిశాడు. ఈసారి అతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ అర్ధ శతకంతో చెలరేగాడు.

తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన వైభవ్ 4 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరంగం సృష్టించి కంగారూ జట్టుపై మొదటి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అంతేకాదు యూత్ వన్డేల్లో 41 సిక్సర్లతో ఉన్ముక్త్ చంద్ నెలకొల్పిన ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. ఉన్ముక్త్ 21 ఇన్నింగ్స్‌ల్లో 38 సిక్సర్లు బాదితే.. ఈ లెఫ్ట్ హ్యాండర్ మాత్రం కేవలం 10 ఇన్నింగ్స్‌ల్లోనే 41 సిక్సర్లు కొట్టాడు. ఆకాశమే హద్దుగా విరుచుకుపడిన ఈ యంగ్ గన్ 70 రన్స్ కొట్టడంతో ప్రత్యర్థికి భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

**35 బంతుల్లోనే వంద**

పన్నెండేళ్లకే రంజీల్లో అరంగేట్రం చేసిన వైభవ్‌ను మెగా వేలలో రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. రూ.1.5 కోట్లకు రాజస్థాన్ శిబిరంలో చేరిన ఈ కుర్రాడు తన బ్యాటింగ్‌ను సానబెట్టుకున్నాడు. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడంతో లక్నోతో మ్యాచ్‌లో వైభవ్‌కు ఓపెనర్‌గా అవకాశం వచ్చింది. తొలి పోరులోనే 35 పరుగులతో ఆకట్టుకున్న ఈ చిచ్చరపిడుగు.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో గర్జించాడు. ఐపీఎల్ హిస్టరీలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకే అన్నట్టు చెలరేగిన వైభవ్.. 35 బంతుల్లోనే వందతో జైపూర్ ప్రేక్షకులకు సెల్యూట్ చేశాడు. అతడి విధ్వంసక ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 11 సిక్సర్లు ఉండడం విశేషం.

### నిప్పులు చెరిగిన భారత బౌలర్లు.. బ్యాటింగ్‌లో తడబడినా..!



ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత-ఏ బౌలర్లు చెలరేగిపోయారు. అంతకుముందు బ్యాటింగ్‌లో తడబడినా, బౌలింగ్‌లో మాత్రం చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే ఆలౌటై, ప్రత్యర్థికి 226 పరుగుల భారీ ఆధిక్యాన్ని కట్టబెట్టినా.. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు చుక్కలు చూపించారు. రెండో రోజు చివర్లో బౌలింగ్‌కు దిగి కేవలం 7.5 ఓవర్లలో ముగ్గురు ఆసీస్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపారు. 3 పరుగుల వద్దనే ఓపెనర్ల పని పట్టి, మరో 13 పరుగుల తర్వాత నాలుగో నంబర్ ఆటగాడిని ఔట్ చేశారు. ఫామ్‌లో ఉన్న సామ్ కొన్‌స్టాస్‌ను (3) గుర్నూర్ బ్రార్.. మరో ఓపెనర్ క్యాంప్‌బెల్ కెల్లావేను (0) సిరాజ్ ఒలివర్ పీక్‌ను (1) మానవ్ సుతార్ ఔట్ చేశారు. ఫలితంగా ఆసీస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 16 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఆ జట్టు లీడ్ 242 పరుగులుగా ఉంది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీని (11) క్రీజ్‌లో ఉన్నాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. ఆసీస్ సాధించిన 420 పరుగుల భారీ స్కోర్‌కు బదులిచ్చే క్రమంలో 194 పరుగులకే ఆలౌటైంది. సాయి సుదర్శన్ (%ఖుఱ రాబసష్ట్రుతీయిఖఅ%) (75) ఒక్కడే ఒంటరిపోరాటం చేశాడు. ఎన్ జగదీసన్ (38), ఆయుశ్ బదోని (21), ప్రసిద్ధ్ కృష్ణ (16 రిటైర్డ్ హర్ట్), కేఎల్ రాహుల్(%ఖూ ఞుష్ట్రబశ్రీ%) (11) రెండంకెల స్కోర్లు చేశారు. ?ఆసీస్ బౌలర్లలో థార్న్‌టన్ 4 వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టాడు. మర్ఫీ 2, సదర్‌ల్యాండ్, రొచ్చిక్కియోలీ, కన్నోల్లీ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. మెక్‌స్వీనీ (74), జాక్ ఎడ్వర్డ్స్ (88), మర్ఫీ (76) అర్ధ సెంచరీలతో రాణించడంతో భారీ స్కోర్ చేసింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. గుర్నూర్ బ్రార్ 3, సిరాజ్, ప్రసిద్ధ్ తలో వికెట్ తీశారు. కాగా, రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్ట్ సిరీస్, 3 మ్యాచ్‌ల అనధికారిక? వన్డే సిరీస్‌ల కోసం ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ఇదివరకే తొలి టెస్ట్ మ్యాచ్ పూర్తి కాగా.. ఆ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

### అమెరికా క్రికెట్ సభ్యత్వంపై సస్పెన్షన్ విధించిన ఐసీసీ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే తన నిర్ణయాన్ని అమలులోకి తెచ్చింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్‌హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్‌ఏ క్రికెట్ వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉన్నది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూఎస్‌ఏ క్రికెట్‌పై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. బోర్డు సభ్యుల మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొన్నది. అయితే ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జాతీయ జట్టు పాల్గొనే హక్కు ఉన్నట్లు ఐసీసీ బోర్డు చెప్పింది.



# నాగార్జున 100వ సినిమా డైరెక్టర్ ఇతడే.. అప్పుడే రిలీజ్ ప్లాన్ కూడా..?



ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీవలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ (%=ఖ ఖుతీష్ట్రఱఎ%) డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# ఆ మాట నేనెప్పుడూ అనలేదు




మలయాళ యంగ్ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల ‘కొత్త లోకా’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు కళ్యాణి మొట్టమొదటి ఫీమేల్ సూపర్ హీరోగా పేరు దక్కించుకుంది. అలాగే భారీ కలెక్షన్లు రాబడుతూ థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. కళ్యాణి ప్రియదర్శన్ వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ పలు కామెంట్స్ చేస్తోంది. ఇక ఇటీవల ఆమె “ఎంతో ఆస్తి ఉన్నప్పటికీ జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశ్యంతో మా తల్లిదండ్రులు తనను తన తమ్ముడిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారని.. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నామని అనడం గమనార్హం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది అని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఈ విషయం కాస్త కళ్యాణి ప్రియదర్శన్ కంట పడటంతో ఈ అమ్మడు స్పందించి ట్విస్ట్ ఇచ్చింది. ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక విజ్ఞప్తి చేసింది. “ఈ మాట నేనెప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఆపండి. అసలు నేను అన్నానా లేదా? అనే విషయం తెలుసుకోకుండా తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. ఇవన్నీ ఫేక్ నమ్మకండి. దయచేసి మీడియా వారు వార్తలు రాసేముందు నిజమా కాదా? అని ధృవీకరించుకోండి. ఈ తప్పుడు వార్తల వల్ల నా కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు” అని చెప్పుకొచ్చింది.

# మిరాయ్ టీం సంచలన నిర్ణయం



పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త. ‘పవర్ స్టార్’ నటించిన ‘ఓజీ’ సినిమా విడుదల నేపథ్యంలో, తేజ సజ్జా నటించిన ‘మిరాయ్’ సినిమా నిర్మాణ బృందం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న ‘మిరాయ్’ సినిమాను గురువారం నాడు ప్రదర్శించకుండా, ఆ స్క్రీన్లను పవన్ కళ్యాణ్ ‘ఓజీ’ సినిమాకు కేటాయించారు. ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీకి ఉదాహరణగా నిలుస్తోంది. సెప్టెంబర్ 12న విడుదలైన ‘మిరాయ్’, ఇప్పటికీ అనేక థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా ఇప్పటికే రూ. 150 కోట్ల మార్క్‌ను దాటే దిశగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ ‘ఓజీ’ విడుదల రోజు అయిన గురువారం నాడు, తమ సినిమాను ప్రదర్శించకుండా అన్ని థియేటర్ల స్క్రీన్లను ‘ఓజీ’ సినిమాకు కేటాయించాలని ‘మిరాయ్’ టీం నిర్ణయించుకుంది. శుక్రవారం నుంచి యథావిధిగా ‘మిరాయ్’ ప్రదర్శనలు కొనసాగుతాయి. పవన్ కళ్యాణ్ మీద గౌరవంతో తీసుకున్న ఈ నిర్ణయంపై ‘మిరాయ్’ టీంకు సినీ వర్గాల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా, పెద్ద సినిమాలు విడుదలైనప్పుడు చిన్న సినిమాల ప్రదర్శనలు నిలిచిపోవడం సహజం. కానీ, మంచి వసూళ్లు సాధిస్తున్న ఒక సినిమా స్వచ్ఛందంగా మరో సినిమా కోసం వైదొలగడం ఒక అరుదైన, ప్రశంసనీయమైన చర్య. ఇది సినిమా పరిశ్రమలో మంచి వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ‘మిరాయ్’ సినిమా విజయవంతంగా నడుస్తున్న ఈ సమయంలో, ప్రేక్షకులను మరింత ఆకట్టుకోవడానికి ఇటీవలే ‘వైబ్ ఉంది’ అనే పాటను కూడా సినిమాలో జతచేశారు. ఈ కొత్త పాటతో సినిమాకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు.



# బన్నీ మాత్రమే నన్ను ఎంకరేజ్ చేశాడు



తమన్నా.. దాదాపు ఇరవై ఏళ్లుగా సినిమాలు చేస్తూనే ఉంది. కుర్రహీరోయిన్లు వస్తున్నా వాళ్లకి పోటీగా హీరోయిన్, స్పెషల్ సాంగ్స్ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తోంది. అయితే తాను ఇప్పుడు ఇలా ఉండటానికి అల్లు అర్జున్ కూడా ఓ కారణం అని చెప్పుకొచ్చింది. రీసెంట్‌గా ‘డూ యూ వాన్నా పార్ట్‌నర్’ అనే వెబ్ సిరీస్?లో లీడ్ రోల్ చేసింది. దీని ప్రమోషన్స్ కోసం ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బన్నీ గురించి ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చింది. ‘అప్పట్లో తెలుగు, తమిళంలో అన్ని రకాల కమర్షియల్ సినిమాలు చేశాను. ప్రతి దానిలోనూ నాలుగైదు సాంగ్స్ ఉండేవి. కానీ అల్లు అర్జున్ మాత్రమే ‘బద్రీనాథ్’ కోసం నేను కూడా తనతో పాటు సరిసమానంగా డ్యాన్స్ చేయాలని ప్రోత్సాహించాడు. ఫ్లోర్ మూమెంట్స్ నేను కూడా చేస్తానని చెప్పి దర్శకుడిని ఒప్పించి తొలి అవకాశమిచ్చాడు. ఈ మూవీ రిలీజైన తర్వాత నాకు డ్యాన్స్ చేసే ఛాన్సులు చాలా వచ్చాయి. స్పెషల్ నంబర్స్‌కి పాపులర్ అయ్యాను’ అని తమన్నా చెప్పుకొచ్చింది. తమన్నా చెప్పింది చూస్తుంటే నిజమే అనిపిస్తుంది. ఎందుకంటే గత కొన్నేళ్లలో బాలీవుడ్?లో హిట్ స్పెషల్ సాంగ్స్ ఈమె కనిపించింది. ‘ఆజ్ కీ రాత్’, నషా, స్పింగ్ జరా, గఫూర్.. ఇలా తదితర పాటల్లో ఓవైపు గ్లామర్ చూపిస్తూ మరోవైపు తన అందచందాలతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. అలానే అ?ల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ కావడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని చెప్పింది.

తమన్నా వ్యక్తిగత విషయానికొస్తే ప్రస్తుతం ఈమె వయసు 35 ఏళ్లు. వయసు పెరుగుతున్నా సరే ఈమెకు అవకాశాలు వరసగా వస్తూనే ఉన్నాయి. అలానే మొన్నమొన్నటివరకు నటుడు విజయ్ వర్మతో డేటింగ్ చేసింది. పెళ్లి కూడా చేసుకుంటారేమోనని అందరూ అనుకున్నారు. కానీ వీళ్లిద్దరూ బ్రేకప్ చెప్పేసుకున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.